

లోగో ఉన్న టీ షర్టులను ఆవిష్కరిస్తున్న లులు మాల్ రీజనల్ డైరెక్టర్ అబ్దుల్ ఖదీర్ తదితరులు

లులు మాల్‌లో 50శాతం డిస్కౌంట్ సేల్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 1 (ఆంధ్రజ్యోతి): లులు మాల్‌లో 50శాతం డిస్కౌంట్ సేల్‌ను తెచ్చామని రీజనల్ డైరెక్టర్ అబ్దుల్ ఖదీర్ షేక్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం లులు మాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 3 నుంచి 6వ తేదీ వరకు ఆఫర్స్ ఉంటాయన్నారు. ఉదయం 8 గంటల నుంచే హైపర్ మార్కెట్ తెరిచి ఉంటుందని ఆయన చెప్పారు. దీనికి తోడు ఎండ్ ఆఫ్ సీజన్ సేల్ జూలై 20 వరకు నడుస్తుందన్నారు. లులు లాయల్ కస్టమర్స్‌కు ఈ నెల 2 నుంచే ఆఫర్లు వర్తిస్తాయని ఆయన పేర్కొన్నారు. లులు గ్రాండ్ షాపింగ్ కార్నివాల్ రూ.1,999 షాపింగ్ చేస్తే బైక్‌లు, స్కూటీలు, గోల్డ్‌కాయిన్స్‌తో పాటు దుబాయ్ ట్రిప్ గెలుచుకునే అవకాశం ఉందన్నారు. లక్కీ డ్రా ద్వారా విజేతలను ఎంపిక చేస్తామన్నారు. రూ.5వేలు ఆపైన షాపింగ్‌పై తక్షణమే గిఫ్ట్ అందజేస్తామని అబ్దుల్ ఖదీర్ షేక్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జీఎం విమేష్, మేనేజర్ ఎడిల్ అరసన్, మాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న సీఓ మురళి

మహిళలు ఆర్థికంగా ఎదగాలి: సీఓ మురళి

కూకట్‌పల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికంగా ఎదగాలని, అందుకు మహిళా సంఘాలు దోహదం చేస్తాయని మూసాపేట సీఓ మురళి అన్నారు. మహిళా సంఘంలో చేరితే కలిగే ప్రయోజనాలపై జనతానగర్‌లోని మహిళలకు సీవో మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక్క రూపాయి కట్టకుండానే స్వయం సహాయక సంఘంలో మహిళలు చేరవచ్చని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు అందించే రుణాల ద్వారా ఆర్థికంగా సొంత కాళ్లపై నిలబడవచ్చని ఆయన తెలిపారు. పొదుపు సంఘాలలో ఉన్న మహిళలు మృతి చెందినట్లయితే రూ.10లక్షల బీమా, అంగ వైకల్యం సంభవిస్తే రూ.5లక్షల ఆర్థిక సాయం అందుతుందని మురళి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు బాలాజీనగర్‌లో ఎమ్మెల్యే పర్యటన

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 1 (ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ డివిజన్‌లో బుధవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పర్యటించనున్నారు. కార్పొరేటర్ శిరీషబాబురావుతో కలిసి రెయిన్‌బో విస్టా దగ్గర ఎస్టీపీ ప్లాంట్, అంబేద్కర్‌నగర్‌లో భూగర్భ డ్రైనేజీని పరిశీలించనున్నారు. ఉదయం 8.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు హాజరు కావాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

వైద్యులు దైవ సమానులు

● కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, జూలై 1(ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రాణపాయ స్థితిలో ఉన్న వారికి మెరుగైన వైద్యం అందించి పునర్జన్మ ప్రసాదించే వైద్యులు దైవ సమానులని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జాతీయ డాక్టర్స్ డేను పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శోభరాజ్, మూసాపేట వైద్యాధికారి మౌనిక, డాక్టర్ వెంకట్‌రావుతో పాటు పలువురు వైద్యులను మంగళవారం ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యులకు డాక్టర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. భూమి ఉన్నంత వరకు సమాజంలో వైద్యులకు ప్రత్యేక స్థానం ఉంటుందని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు.



డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శోభరాజ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

అన్ని దానాల్లో రక్తదానం మిన్న..

అన్ని దానాల్లో కన్నా రక్తదానం మిన్న అని, రక్తదానం చేయడమంటే ఆపదలో ఉన్న వారికి పునర్జన్మ ప్రసాదించడమేనని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి గీతాంజలి పాఠశాల ఆధ్వర్యంలో రక్తదానంపై మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మూడు నెలలకొకసారి రక్తదానం చేయాలని ఎమ్మెల్యే ప్రజలకు సూచించారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..

హైదర్‌నగర్: డాక్టర్స్ డే సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి జలవాయువిహార్ కాలనీలోని ఆకాశగంగ కమ్యూనిటీహాల్‌లో పలువురు వైద్యులను సన్మానించారు. కేర్ ఆస్పత్రి జేపీఎల్ రంగనాథ్, హోమియోపతి డాక్టర్ వాసా ఎలియారెడ్డి, హకీంపేట్ ఏరోస్పేస్ సెంటర్ సీనియర్ డాక్టర్ సురేందర్‌రాజును రోటరీ క్లబ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రవీంద్రవర్మ, సెక్రటరీ నాగరాజు, ట్రెజరర్ శివశంకర్‌రావు సన్మానించారు.

పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

● టీపీసీసీ ఉపాధ్యక్షుడు రమేశ్

కూకట్‌పల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షపాతి అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, జశ్వంత్‌రావుతో కలిసి నల్ల చెరువును మంగళవారం పరిశీలించారు. నల్లచెరువులో జరుగుతున్న సుందరీకరణ పనులపై ఆరా తీశారు. అనంతరం రమేశ్ మాట్లాడుతూ, పేద ప్రజలకు నష్టం కలిగించే పనులు కాంగ్రెస్ చేయదని అన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో పట్టా భూములు ఉన్న వారందరికీ టీడీఆర్‌లు అందిస్తామన్నారు. నల్లచెరువు సుందరీకరణలో భాగంగా వాకింగ్, జాగింగ్ ట్రాక్, గ్రీనరీ, ఫౌంటేన్ల నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని గుర్తు చేశారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని నల్లచెరువును అందంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ నాయకులు నాగరాజు, కొండల్‌రెడ్డి, సంజీవ్‌రావు, ప్రతాప్, రవి పాల్గొన్నారు.



నల్లచెరువు సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్

పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా: ఎమ్మెల్సీ కోదండరాం

పంజాగుట్ట, జూలై 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని టీజేఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. తెలంగాణ గవర్నమెంట్ విమెన్ పెన్షనర్స్ అసోసియేషన్ ఛైర్‌పర్సన్ ఉమాదేవి అధ్యక్షతన సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఆయనతో పాటు ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, జాతీయ పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ జయభారతి, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ జేఏసీ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఆలిండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ సుధాకర్, వివిధ సంఘాల నాయకులు రాజేందర్‌బాబు, పుల్లయ్య, వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు. పెన్షనర్లకు తన మద్దతు ఉంటుందని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తాను కూడా పెన్షనర్‌నేనని, ఇందులో భాగస్వామ్యం అవుతానని చెప్పారు. తాను ఉపాధ్యాయుడిగా వీఆర్ఎస్ తీసుకున్నానని ఇప్పటి వరకూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి అన్నారు. ఒక్క నెల పెన్షన్ మాత్రమే అందుకున్నానని తెలిపారు. యూనియన్‌లు పోరాటం చేయాలని, ఒక పార్టీకి, ప్రభుత్వానికి అనుబంధంగా ఉండొద్దన్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు అందేలా హెల్త్ కార్డులు ఇవ్వాలని, డీఏ ఇవ్వాలని, మహిళా పెన్షనర్స్ సంఘం నాయకులకు ఈహెచ్ఎస్ కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని ఉమాదేవి డిమాండ్ చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో పెన్షనర్ల జాతీయ, రాష్ట్ర సంఘాల నేతలు పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ధనలక్ష్మి, ఎస్.ఎం.ఎల్ నాగమాంబ, నాగమణిరెడ్డి, భాగ్యలక్ష్మి, లక్ష్మి, వరూధిని, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన మున్నూరుకాపు జర్నలిస్టులు

కూకట్‌పల్లి, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మున్నూరుకాపుల పేరు చివరన అందరికీ పటేల్ అని పెడుతూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయాలని మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు లక్ష్మణ్‌పటేల్, యూత్ ఫోర్స్ నాయకుడు వెంకట్‌పటేల్‌లు అన్నారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం సభ్యులు మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, మున్నూరుకాపులు తెలంగాణలో ఉన్న గ్రామాలలో పోలీస్ పటేల్, మాలి పటేల్‌గా విశేష సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. ఇప్పటికే చాలా జిల్లాలలో మున్నూరుకాపులను పటేల్ అని పిలుస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వం గెజిట్ విడుదలకు ఎంపీ రవిచంద్ర కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం సభ్యులు బాలరాజుపటేల్, సాయిపటేల్ పాల్గొన్నారు.



జలమండలి జీఎం హరిశంకర్‌ను శాలువాతో సత్కరిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

జలమండలి జీఎంతో కార్పొరేటర్ సమావేశం

అల్లాపూర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ సబీహా బేగం అధికారులను కోరారు. ఈ మేరకు జలమండలి జనరల్ మేనేజర్ హరిశంకర్‌తో కార్పొరేటర్ మంగళవారం భేటీ అయ్యారు. పర్వత్‌నగర్, వివేకానందనగర్, గాయత్రినగర్, పద్మావతినగర్, సెంట్రల్ అల్లాపూర్, రామారావునగర్, ఆర్‌కే సొసైటీ కాలనీలలో నీటి సరఫరా సరిగా లేదని, జీఎం హరిశంకర్ ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ విన్నవించారు. అంతకు ముందు ఆయనను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో జలమండలి గాయత్రినగర్ సెక్షన్ మేనేజర్ అస్మిత కుమార్, జాకి, విలియం ప్రకాష్, కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు పలువురు పాల్గొన్నారు.

5కే రన్ పోస్టరు ఆవిష్కరణ



డాక్టర్స్ డేను పురస్కరించుకుని ఈ నెల 6న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న 5కే రన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టరును ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. స్టార్టప్ కంపెనీ అడ్వైజర్ శ్రీనివాస్, డాక్టర్ కీర్తి పాల్గొన్నారు.
- హైదర్‌నగర్, ఆంధ్రజ్యోతి



చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

అన్ని చెరువులను సుందరీకరిస్తాం

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, జూలై 1(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని అన్ని చెరువులను దశలవారీగా సుందరీకరిస్తామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని కాయిదమ్మకుంట చెరువును మంగళవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మల్లిగవాడ్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లిగవాడ్ ఫౌండేషన్ చెరువుల సుందరీకరణ కోసం ముందుకు రావడం పట్ల సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



పాఠశాలలో బోర్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, లయన్స్ క్లబ్ సభ్యులు

ప్రభుత్వ పాఠశాలలో బోర్‌వెల్ ప్రారంభం

మియాపూర్, జూలై 1(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో సేవా కార్యక్రమాలు చేస్తే పేదలకు చేసినట్లేనని మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. లయన్స్ క్లబ్ చేయూతతో మియాపూర్ విలేజ్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్‌వెల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరై బోర్‌వెల్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతనిస్తే వారు భవిష్యత్‌లో రాణిస్తారని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బైక్ దొంగల అరెస్ట్



పోలీసులు స్వాధీనం చేసుకున్న బైక్‌లు

మియాపూర్, జూలై 1(ఆంధ్రజ్యోతి): పార్కింగ్ చేసిన బైకులను దొంగిలిస్తున్న ఇద్దరు వ్యక్తులను మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి 4 బైక్‌లను స్వాధీనం చేసుకున్న సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. గోకుల్‌ప్లాట్‌కు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు బైక్ చోరీ కేసు నమోదు చేసుకున్న మియాపూర్ పోలీసులు విచారణ చేపట్టారు. గోకుల్‌ప్లాట్‌కు చెందిన శశికిరణ్, యశ్వంత్ బైక్ చోరీలకు పాల్పడుతునారన్న సమాచారంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సన్మానిస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్



కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, రోటరీ క్లబ్ ప్రతినిధులు



5కే రన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి

ఘనంగా అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం

గచ్చిబౌలి, జూలై 1(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని శేరిలింగంపల్లిలో ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వైద్యులను సన్మానించారు. కార్పొరేటర్ నాగేందర్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు ప్రాణం పోస్తారన్నారు. వైద్యులను సన్మానించుకోవడం గర్వకారణమన్నారు. వైద్యులను దైవంతో సమానంగా భావించి వారికి మంచి గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అంతకుముందు లైన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కొండా విజయ్‌కుమార్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..

హైదర్‌నగర్, జూలై 1(ఆంధ్రజ్యోతి): డాక్టర్స్ డే సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి జలవాయువిహార్ కాలనీలోని ఆకాశగంగ కమ్యూనిటీహాల్‌లో పలువురు వైద్యులను సన్మానించారు. కేర్ ఆస్పత్రి జేఏఎల్ రంగనాథ్, హోమియోపతి డాక్టర్ వాసా ఎలియారెడ్డి, హకింపేట్ ఏరోస్పేస్ సెంటర్ సీనియర్ డాక్టర్ కె.సురేందర్‌రాజును రోటరీ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షుడు రవీంద్రవర్మ, సెక్రటరీ నాగరాజు, ట్రెజరర్ శివశంకర్ రావు సన్మానించారు.

6న 5కే రన్..

డాక్టర్స్ డేను పురస్కరించుకుని ఈ నెల 6న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్న 5కె రన్ పోస్టర్‌ను ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. స్టార్టప్ కంపెనీ అడ్వైజర్ లగాని శ్రీనివాస్, డాక్టర్ కీర్తి ఈ రన్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో..




వైద్యులను సన్మానిస్తున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, డాక్టర్స్ ఫోరం ప్రతినిధులు

గచ్చిబౌలి, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, డాక్టర్స్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని ఎర్త్ అండ్ స్పేస్ సైన్స్ విభాగం కార్యాలయంలో డాక్టర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ బీసీరాయ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హెచ్‌సీయూ ఉపకులపతి ఆచార్య బీజే రావు, డాక్టర్ రవి ఆండ్ర్యూస్, అపోలో హాస్పిటల్ నెఫ్రాలజీ విభాగధిపతులు హాజరై వైద్యులను సన్మానించారు.

కనులపండువగా సుబ్రమణ్యేశ్వర స్వామి కల్యాణం

ఖేల్‌కాలనీ, జూలై 1(ఆంధ్రజ్యోతి): ఆషాఢ శుద్ధ షష్ఠి పర్వదినం సందర్భంగా మంగళవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి విశేష పూజలు జరిగాయి. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలు నిర్వహించారు. ఉదయం స్వామివారి మూలవిగ్రహానికి విశేష ఫల పంచామృతాభిషేకం, విశేష అర్చన, పుష్పార్చన జరిగాయి. సాయంత్రం సుగంధ పుష్పాలతో సుందరంగా అలంకరించిన మంపడంలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

రగ్బీ లీగ్‌లో హైదరాబాద్ మూడో స్థానం



జావేద్ హుస్సేన్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): జీఎంఆర్ రబ్బీ ప్రీమియర్ లీగ్ తొలి సీజన్‌ను హైదరాబాద్ హీరోస్ జట్టు తృతీయ స్థానంతో ముగించింది. మంగళవారం మూడో స్థానం కోసం జరిగిన పోరులో హైదరాబాద్ జట్టు 17-12తో బెంగళూరు బ్రేవ్‌హార్ట్స్‌పై గెలిచింది. హైదరాబాద్ ఆటగాడు జావేద్ హుస్సేన్ ప్లేయర్ ఆఫ్ ద సీజన్ అవార్డును సొంతం చేసుకున్నాడు.

పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

● ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

పంజాగుట్ట, జూలై 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలంగాణ జనసమితి (టీజేఎస్) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ గవర్నమెంట్ విమెన్ పెన్షనర్స్ అసోసియేషన్ చైర్‌పర్సన్ ఆర్.ఉమాదేవి అధ్యక్షతన సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఆయనతోపాటు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, జాతీయ పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ జయభారతి, తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జేఏసీ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ సుధాకర్, వివిధ సంఘాల నాయకులు రాజేందర్‌బాబు, పుల్లయ్య, వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, చంద్రశేఖర్, తదితరులు మాట్లాడారు. పెన్షనర్లకు తన మద్దతు ఉంటుందని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తాను కూడా పెన్షనర్‌ను అని, ఇందులో భాగస్వామ్యం అవుతానని అన్నారు. తాను ఉపాధ్యాయుడిగా వీఆర్ఎస్ తీసుకున్నానని ఇప్పటి వరకూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఒక్క నెల పెన్షన్ మాత్రమే అందుకున్నానని తెలిపారు. యూనియన్‌లు పోరాటం చేయాలని, ఒక పార్టీకి, ప్రభుత్వానికి అనుబంధంగా ఉండొద్దన్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో పెన్షనర్లకు నగదు రహిత వైద్య సేవలు అందేలా హెల్త్ కార్డులు ఇవ్వాలని, డీఏ ఇవ్వాలని, మహిళా పెన్షనర్స్ సంఘం నాయకులకు ఈహెచ్ఎస్ కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని ఆర్.ఉమాదేవి డిమాండ్ చేశారు. సమావేశంలో పెన్షనర్ల జాతీయ, రాష్ట్ర సంఘాల నేతలు పాల్గొని మద్దతు తెలిపారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జాతీయస్థాయి పోరాటం చేసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. అసోసియేషన్ నాయకులు కె.ధనలక్ష్మి, ఎస్.ఎం.ఎల్ నాగమాంబ, నాగమణి రెడ్డి, భాగ్యలక్ష్మి, జి.లక్ష్మి, డి.వరూధిని, సుగుణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

భారీ వర్షం.. జలమయమైన రోడ్లు



గచ్చిబౌలిలో రోడ్డుపై నిలిచిన వర్షం నీరు

రాయదుర్గం, జూలై 1(ఆంధ్రజ్యోతి): మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం కురిసింది. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గచ్చిబౌలి, రాయదుర్గం, మాదాపూర్, కొండాపూర్, మియాపూర్, శేరిలింగంపల్లి ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. ఉద్యోగులు, విద్యార్థులు తడిసి ముద్దయ్యారు. వాహనాలు నెమ్మదిగా కదలడంతో ట్రాఫిక్ స్తంభించింది. నిమిషాల వ్యవధి ప్రయాణానికి గంటకు పైగా సమయం పట్టడంతో వాహనదారులు నరకయాతన పడ్డారు. ద్విచక్రవాహనదారులు తడుస్తూనే ట్రాఫిక్‌లో చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

చందానగర్, జూలై 1(ఆంధ్రజ్యోతి): భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో మనస్తాపంతో భార్య ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగండ్లలోని అపర్ణ సైబర్ కమ్యూనిటీలో అరుణ శివాజీ పాటిల్(30) భర్త నిలేష్‌పాటిల్‌తో కలిసి నివాసం ఉంటుంది. వీరిద్దరూ ఐటీ ఉద్యోగులు. వీరు తరుచుగా గొడవ పడేవారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 9 గంటలకు అరుణ శివాజీ పాటిల్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి సోదరుడు చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.


శ్రీనివాసరావుకు సీఎం సహాయనిధి ఎల్ఓసీని అందిస్తున్న హన్మంత్‌రెడ్డి

పేదల వైద్యచికిత్సలకు సీఎంఆర్ఎఫ్ అండ

నిజాంపేట, జూలై 1 (ఆంధ్రజ్యోతి): పేదల అత్యవసర వైద్య చికిత్సలు చేయించుకొనేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోందని, ఈ అవకాశాన్ని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. నిజాంపేటకు చెందిన సీహెచ్ శ్రీనివాసరావు కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నిమ్స్‌లో చికిత్స చేయించుకొనేందుకు ఆర్థిక స్తోమత లేక హన్మంత్‌రెడ్డిని ఆశ్రయించగా, ఆయన జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2,50,000లు మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్ఓసీని మంగళవారం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మంత్‌రెడ్డి లబ్ధిదారుడు శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్, దూసకంటి పద్మారావు, గోపాల్‌యాదవ్, సంజీవరెడ్డి, అంజల్, నర్సింగ రావు, షకీల్ ఉన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో మరో ఇద్దరికి..

కుత్బుల్లాపూర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం డివిజన్‌కు చెందిన తాళ్లపల్లి అక్షయ, సుభాష్‌నగర్ డివిజన్‌కు చెందిన సుజిత్‌కుమార్‌లు అనారోగ్యంతో బాధపడుతున్నారు. చికిత్స చేయించుకొనేందుకు ఆర్థిక చేయూత నందించాలని వారు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆశ్రయించగా, ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్ఓసీ పత్రాలను మంగళవారం చింతల్‌లోని క్యాంపు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, గాజులరామారం డివిజన్ పార్టీ అధ్యక్షుడు విజయరాంరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఉద్యమకారుడు కస్తూరి బాలరాజు, న్యాయవాది కమలాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

నత్తనడక పనులతో అవస్థలు

- నాలుగు నెలలైనా పూర్తి కాని పైప్‌లైన్ పనులు
- మురుగు నీరు రోడ్డుపైకి చేరి రాకపోకలకు ఇక్కట్లు

పేట్‌బషీరాబాద్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): డ్రైనేజీ పైప్‌లైన్ పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొంపల్లి మున్సిపల్ పరిధిలోని సినీ ప్లానెట్ పక్కన ప్రధాన రహదారిలో దాదాపు రూ. 90 లక్షల వ్యయంతో పైప్‌లైన్ పనులు చేస్తున్నారు. నాలుగు నెలలైనా పనులు పూర్తికాకపోవడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు, పాదచారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇలా ఉండగా, సోమవారం రాత్రి కురిసిన వర్షపు నీరు, దీనికి తోడు మురుగు పొంగి పనుల జరుగుతున్న ప్రాంతంలో రహదారిలో మోకాలు లోతు నీరు నిలిచి పోయింది. మంగళవారం ఉదయం ఆ దారిలో వెళ్లాల్సిన ప్రయాణికులు ఆ నీటిలో నడిచి వెళ్లలేక వెనుదిగి వెళ్లాల్సి వచ్చిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత విభాగం ఉన్నతాధికారులు స్పందించి పైప్‌లైన్ పనుల ను త్వరగా పూర్తి చేయించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.


రహదారిపై భారీగా నిలిచిన నీరు

అధికారులందరూ ఇన్‌చార్జీలే!

- పరిష్కారం కాని సమస్యలు
- అవస్థలు పడుతున్న కొంపల్లి మున్సిపాలిటీ వాసులు

పేట్‌బషీరాబాద్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీగా ఏర్పడి ఏడేళ్లైనా శాశ్వత అధికారులను నియమించకపోవడంతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని కొంపల్లివాసులు వాపోతున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి, దూలపల్లి గ్రామ పంచాయతీలను కలిపి 2019 ఏప్రిల్‌లో కొంపల్లి మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి నేటికీ ఇక్కడ ఇన్‌చార్జి అధికారులే పని చేస్తున్నారు.

- మున్సిపాలిటీ పరిధిలో 28 వేలకుపైగా ఓటర్లుండగా.. లక్షకు పైగా జనాభా ఉంది. 18 డివిజన్లుగా విభజించి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నికలు నిర్వహించగా, 4 బీజేపీ, 4 కాంగ్రెస్, 10 బీఆర్ఎస్ కౌన్సిలర్లు గెలుపొందారు. కాంగ్రెస్ నుంచి ఓ కౌన్సిలర్ బీఆర్ఎస్‌లో చేరారు. మున్సిపల్ చైర్మన్‌గా బీఆర్ఎస్ నాయకుడు కొనసాగారు. ఏదైనా సమస్య ఉందని చెప్పుకోవడానికి వస్తే ఇన్‌చార్జి అధికారి కార్యాలయంలో లేకపోవడంతో సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని స్థానికులు వాపోతున్నారు.



కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయం

మూడురోజులే ఇక్కడ..

ప్రస్తుతం పని చేస్తున్న డీఈ మూడు రోజులు ఇక్కడ, మరో మూడు రోజులు షాద్‌నగర్‌లో పని చేస్తున్నారు. ఏఈ ఇక్కడ మూడు రోజులు, నిజాంపేటలో మూడు రోజులు, టౌన్‌ప్లానింగ్ అధికారి ఇక్కడ మూడు రోజులు, మొయినాబాద్‌లో మూడు రోజులు పని చేస్తున్నారు. ఇటీవల మేనేజర్ బదిలీపై వెళ్లారు. దీంతో ఆ పోస్టు కూడా ఖాళీగానే ఉంది. ఆయా శాఖల పరిధిలోకి వచ్చే సమస్యలను చెప్పుకునేందుకు వస్తున్న ప్రజలకు సంబంధిత అధికారులు అందుబాటులో ఉండకపోవడంతో కమిషనర్ వద్దకు వెళ్లి వినతిపత్రం అంద జేస్తుండటంతో అన్ని సమస్యలను పరిష్కరించడం ఆయనకు కూడా ఇబ్బందిగా మారిందని, ఇన్‌చార్జీలు కాకుండా రెగ్యులర్ అధికారులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు. టౌన్‌ప్లానింగ్ అధికారి పర్మనెంట్‌గా లేకపోవడంతో మున్సిపల్ పరిధిలో విచ్చలవిడిగా అక్రమ షెడ్లు, అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఇంజినీరింగ్ అధికారి సరిగా లేక అంతర్గత రహదారుల కూడా గుంతలుగా మారి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.

బ్లాక్‌డైమండ్ కాలనీ పార్కులను కాపాడండి

- టౌన్‌ప్లానింగ్ అధికారులకు బీజేపీ నేత వినతి

నిజాంపేట, జూలై1 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ బాచుపల్లి బ్లాక్‌డైమండ్ కాలనీలో కబ్జాకు గురవుతున్న పార్కులను పరిరక్షించాలని బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 58,59లలో హెచ్ఎండీఏ లేఅవుట్‌తో బ్లాక్‌డైమండ్ కాలనీ ఏర్పడిందని, కాలనీలో 6795 గజాల విస్తీర్ణంలో మూడు పార్కులు ఉన్నాయన్నారు. ఈ పార్కు స్థలాలను కొందరు ప్రైవేట్ వ్యక్తులు, బిల్డర్లు కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేస్తూ ఆధారాలను అందజేశారు. కాలనీకి చెందిన కమ్యూనిటీ హాల్‌ను ఓ వ్యాపార సంస్థ పార్కింగ్ కోసం వాడుకుంటోందని, ఆ సంస్థపై చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులను కలిసిన వారిలో ఈశ్వర్‌రెడ్డి, అమలేశ్వరి, చందు, ముకేష్ పాల్గొన్నారు.

బాపూనగర్‌లో కుక్కల బెడద

కుత్బుల్లాపూర్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని బాపూనగర్‌లో వీధి కుక్కల బెడద ఎక్కువైంది. ప్రధానంగా 3, 5 నంబర్ల రోడ్లపై గుంపులుగా తిరుగుతూ ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారుల వెంటపడి గాయపర్చేందుకు యత్నిస్తున్నాయి. మంగళవారం ఉదయం ఓ వాహనదారుడిపై దాడి చేసేందుకు కుక్కలు యత్నించగా, అతను తృటిలో తప్పించుకున్నాడు. సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారించాలని స్థానికులు కోరుతున్నారు.


బాపూనగర్‌లో స్వైరవిహారం చేస్తున్న కుక్కలు


కాలనీ సంఘాల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. యాదవ్ సంఘం సభ్యులు, పలు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, నాయకులు ఎమ్మెల్సీని మంగళవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ రాజు మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వెంటనే పరిష్కరించాలని కోరారు. త్వరలో తమ కాలనీల్లో నిర్వహించే బోనాల వేడుకల్లో పాల్గొనాలని పలు కాలనీల ప్రతినిధులు ఎమ్మెల్సీ రాజును ఆహ్వానించారు.


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న నూతన కమిటీ సభ్యులు

సమష్టి కృషితోనే కాలనీల అభివృద్ధి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

పేట్‌బషీరాబాద్, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : సంక్షేమ సంఘాల సమష్టి కృషితోనే కాలనీల అభివృద్ధి సాధ్యమవుతుందని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్‌లోని పాండుబస్తీ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యేను జీడిమెట్ల డివిజన్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘం సభ్యులందరూ ఐకమత్యంగా ఉండి కాలనీని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సురేష్‌రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పర మీస్ కుమార్, తమ్మశెట్టి వరలక్ష్మి, సుకన్య, శ్రీశైలంయాదవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

- ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం


మాట్లాడుతున్న ప్రొ. కోదండరాం

పంజాగుట్ట, జూలై 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెన్షనర్ల సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలంగాణ జనసమితి (టీజేఎస్) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తెలంగాణ గవర్నమెంట్ విమెన్ పెన్షనర్స్ అసోసియేషన్ చైర్‌పర్సన్ ఆర్.ఉమాదేవి అధ్యక్షతన సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ప్రొ.కోదండరాంతో పాటు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, జాతీయ పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ జయభారతి, తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జేఏసీ అధ్యక్షుడు లక్ష్మయ్య, ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ సుధాకర్, వివిధ సంఘాల నాయకులు రాజేందర్ బాబు, పుల్ల య్య, వెంకట్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, చంద్రశేఖర్, తదితరులు మాట్లాడారు. తాను కూడా పెన్షనర్‌ను అని, పెన్షనర్లకు తన మద్దతు ఉంటుందని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. తాను ఉపాధ్యాయుడిగా వీఆర్ఎస్ తీసుకున్నానని ఇప్పటి వరకూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అన్నారు. అసోసియేషన్ నాయకులు కె. ధనలక్ష్మి, ఎస్.ఎం.ఎల్ నాగమాంబ, నాగమణి రెడ్డి, భాగ్యలక్ష్మి, జి.లక్ష్మి, డి.వరూధిని, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి

నిజాంపేట, జూలై 1 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట పరిధిలోని సంత్ సేవాలాల్ మహరాజ్ జగదాంబ ఆలయ ప్రాంగణంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బంజారా సేవా సంఘంలో కమిటీ ప్రధాన కార్యదర్శి రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, డాక్టర్ బుద్దే శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణతో పాటు వర్షాలు సమృద్ధిగా కురిసేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని హన్మంత్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, వాసు దేవ్, ప్రవీణ్, లడ్డూ, సంజీవరెడ్డి, ఆదిరెడ్డి, శ్రీనివాసులు, బంజారా కమిటీ సభ్యులు రాము నాయక్, రాజు నాయక్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.